
SBJ NEWS
స్వర్ణ భారతజ్యోతి

www.swarnabharathajyothi.com
# స్వర్ణ భారతజ్యోతి
తెలుగు దినపత్రిక
APTEL/2007/20124




రంగారెడ్డి | సంపుటి: 2 | సంచిక:85 | శనివారం 5 సెప్టెంబర్ 2026 | పేజీలు:08 | వెల:రూ4/-



# ఢిల్లీలో వాన బీభత్సం..

## విమాన రాకపోకలకు బ్రేక్

- వర్షానికి విలవిలలాడిన దేశ రాజధాని
- విమానాశ్రయం జలమయం
- ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో నీటిమునిగిన పలు ప్రాంతాలు
- తొమ్మిది విమానాలు ఇతర నగరాలకు మళ్లింపు
- 400కుపైగా విమానాలు ఆలస్యం..
- వేలాది మంది ప్రయాణికుల అవస్థలు
- ఢిల్లీకి రెడ్ అలర్ట్.. మరిన్ని భారీ వర్షాల హెచ్చరిక

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4.**
దేశ రాజధాని ఢిల్లీ శుక్రవారం కుండపోత వర్షానికి అల్లకల్లోలమైంది. మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుం డా కురిసిన భారీ వర్షం నగరాన్ని అతలాకుతలం చేసి ంది. ముఖ్యంగా దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం జలమ యమవడంతో విమాన సర్వీసులు తీవ్ర అంతరా యాని కి గురయ్యాయి. విమానాశ్రయ ప్రాంగణంలోని పలు ప్రాంతాల్లో భారీ గా నీరు చేరడంతో రాకపోకలు స్తం భించిపో యాయి. వేలాది మంది ప్రయాణికులు గంట ల తరబడి విమా నాశ్రయంలోనే నిరీక్షించాల్సిన పరి స్థితి ఏర్పడింది. భారీ వర్షంతో పాటు నగరంలోని ప్ర ధాన రహదారులు, అండర్‌పాస్‌లు కూడా

అక్షరాస్యత గణాంకాలపై
## జగన్ ప్రశ్నలు

- ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శ
- 82.1 శాతం అక్షరాస్యత రేటు ఎక్కడి నుంచి వచ్చిందని నిలదీత
- ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం



కొండా సురేఖ తొలగింపు
## బాధాకరమే..

- కానీ పార్టీ క్రమశిక్షణే ముఖ్యం
- మహేశ్ కుమార్ గౌడ్
- క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎంతటివారైనా ఉపేక్షించబోమన్న టీపీసీసీ చీఫ్
- సుస్మిత వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన ఏఐసీసీ
- కాంగ్రెస్‌లోనే కొనసాగితే భవిష్యత్తులో అవకాశాలు ఉంటాయని సూచన





భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులు
## వేగవంతం చేయాలి:

- మంత్రి పొంగులేటి
- శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
- ముక్కోటి, శ్రీరామనవమి నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశాలు
- పుష్కరాల నాటికి ఘాట్లు, పరిసరాల అభివృద్ధిపై దృష్టి

**భద్రాచలం, సెప్టెంబర్ 4.**
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయా లని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యేలు తెల్లం వెం కట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణలతో కలి సి భద్రాచలం ఆలయాన్ని సం దర్శించిన మంత్రి స్వామివారిని ద ర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆలయ అర్చకులు వేదాశీర్వచనం

## గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు

- మంత్రి పొన్నం ప్రభాకర్
- యూనియన్ ప్రతినిధులతో సమావేశమైన రవాణా శాఖ మంత్రి
- యాప్ ఆధారిత రవాణా రంగ సమస్యలపై వినతి
- డ్రైవర్ల సంక్షేమం, ప్రయాణికులకు మెరుగైన సేవలే లక్ష్యమన్న మంత్రి



## విజయ్ తొలి విదేశీ పర్యటనకు సన్నాహాలు

- బ్రిటన్‌లో పెట్టుబడుల వేటకు సీఎం విజయ్
- సెప్టెంబర్ 10 నుంచి 16 వరకు లండన్ పర్యటన
- పారిశ్రామికవేత్తలతో కీలక భేటీలు
- వ్యక్తిగత పర్యటనపై ఊహాగానాలు



22ఏ భూముల అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై
## హరీశ్ రావు విమర్శలు



- కొటాలలో బీఆర్ఎస్ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి
- రైతుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని డిమాండ్
- రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి



## బీఆర్ఎస్ విమర్శలకు మంత్రి సీతక్క కౌంటర్

- 'పచ్చ కాంగ్రెస్' వ్యాఖ్యలు హాస్యాస్పదమని వ్యాఖ్య
- సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతిపక్షాల వైఖరిని తప్పుబట్టిన మంత్రి
- వ్యక్తిగత దూషణలు, కించపరిచే రాజకీయాలను సహించబోమని హెచ్చరిక

# ఢిల్లీలో వాన బీభత్సం..

**-విమాన రాకపోకలకు బ్రేక్**
**- వర్షానికి విలవిలలాడిన దేశ రాజధాని**
**- విమానాశ్రయం జలమయం**
**- ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో నీటిమునిగిన పలు ప్రాంతాలు**
**- తొమ్మిది విమానాలు ఇతర నగరాలకు మళ్లింపు**
**- 400కుపైగా విమానాలు ఆలస్యం.. వేలాది మంది ప్రయాణికుల అవస్థలు**
**- ఢిల్లీకి రెడ్ అలర్ట్.. మరిన్ని భారీ వర్షాల హెచ్చరిక**



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4.** దేశ రాజధాని ఢిల్లీ శుక్రవారం కుండపోత వర్షానికి అల్లకల్లోలమైంది. మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షం నగరాన్ని అతలాకుతలం చేసింది. ముఖ్యంగా దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం జలమయమవడంతో విమాన సర్వీసులు తీవ్ర అంతరాయానికి గురయ్యాయి. విమానాశ్రయ ప్రాంగణంలోని పలు ప్రాంతాల్లో భారీగా నీరు చేరడంతో రాకపోకలు స్తంభించిపోయాయి. వేలాది మంది ప్రయాణికులు గంటల తరబడి విమానాశ్రయంలోనే నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారీ వర్షంతో పాటు నగరంలోని ప్రధాన రహదారులు, అండర్‌పాస్‌లు కూడా నీటితో నిండిపోవడంతో ట్రాఫిక్ తీవ్రంగా ప్రభావితమైంది. వర్షం తీవ్రత కారణంగా మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 4:30 గంటల మధ్యలో కనీసం తొమ్మిది విమానాలను అధికారులు ఇతర నగరాలకు మళ్లించారు. వీటిలో నాలుగు విమానాలను జైపూర్‌కు, నాలుగు విమానాలను లక్నోకు, మరో విమానాన్ని అహ్మదాబాద్‌కు తరలించారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో అనేక విమానాలు గాల్లోనే చక్కర్లు కొట్టాల్సి వచ్చింది. అత్యవసర భద్రతా చర్యలలో భాగంగా విమానాలను మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికుల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యమని విమానయాన సంస్థలు వెల్లడించాయి.

## అక్షరాస్యత గణాంకాలపై జగన్ ప్రశ్నలు

**తాడేపల్లి, సెప్టెంబర్ 4.**
ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యత రేటుకు సంబంధించిన గణాంకాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోపించారు. 2024లో 72.6 శాతంగా ఉన్న అక్షరాస్యత రేటు 2026లో 82.1 శాతానికి పెరిగిందని విద్యాశాఖ మంత్రి ప్రకటించడం ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు. ఇంకా 2026 సంవత్సరం పూర్తికాకముందే ఆ గణాంకాలు ఎలా వచ్చాయో ప్రభుత్వం ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన జగన్, కేంద్ర ప్రభుత్వ గణాంకాలు మరియు కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ పరిధిలోని ఎన్‌ఎస్‌ఎస్‌వో నిర్వహించిన సర్వేల ఆధారంగా రూపొందిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదికలను ప్రస్తావించారు. జూన్ 2023 నుంచి జూన్ 2024 మధ్య నిర్వహించిన సర్వే ఆధారంగా రూపొందించిన 2023-24 వార్షిక నివేదిక ప్రకారం రాష్ట్రంలో 7 సంవత్సరాలు పైబడిన వారి అక్షరాస్యత రేటు 72.6 శాతంగా నమోదైందని పేర్కొన్నారు. 2018-19లో 69.1 శాతంగా ఉన్న ఈ రేటు క్రమంగా పెరిగి 72.6 శాతానికి చేరిందని వివరించారు.

## భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : మంత్రి పొంగులేటి

**భద్రాచలం, సెప్టెంబర్ 4.**
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణలతో కలిసి భద్రాచలం ఆలయాన్ని సందర్శించిన మంత్రి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలతో సత్కరించారు. దర్శనం అనంతరం ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిత్రకూట మండపం, గోశాల, అన్నదాన సత్రం, విస్తా కాంప్లెక్స్, శివాలయ మార్గం, ఉత్తర ద్వారం, మాడవీధులు, రామాలయం పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. పనుల నాణ్యత, అమలు విధానం, పూర్తి చేసే గడువులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముక్కోటి ఉత్సవాల నాటికి ఉత్తర ద్వారం పనులను పూర్తి చేయాలని, అలాగే శ్రీరామనవమి సమయానికి మిగిలిన ఆలయ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు, ఆర్కిటెక్ట్‌లు, సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. రానున్న 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని గోదావరి ఘాట్లు, పరివాహక ప్రాంతాల అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు భద్రాచలానికి వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన మౌలిక వసతులను ముందుగానే సిద్ధం చేయాలని తెలిపారు. భక్తుల రాకపోకలు, స్నాన ఘాట్లు, పారిశుధ్యం, రవాణా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. భద్రాచలం ఆలయ పరిసరాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.276 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ నిధులతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఉండాలని పేర్కొన్నారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, దీర్ఘకాలం నిలిచేలా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం తెలంగాణ రాష్ట్రానికి ఆధ్యాత్మిక చిహ్నమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ భద్రాచలాన్ని దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

## కొండా సురేఖ తొలగింపు బాధాకరమే..



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4.**
తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించిన అంశంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఈ నిర్ణయం వ్యక్తిగతంగా బాధ కలిగించేదేనని పేర్కొంటూనే, పార్టీ క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ నియమాలను ఉల్లంఘించే వారిపై ఎంతటి స్థాయిలో ఉన్న నాయకులైనా చర్యలు తప్పవని, కాంగ్రెస్ అధిష్ఠానం క్రమశిక్షణ విషయంలో రాజీ పడదని తేల్చి చెప్పారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. కొండా సురేఖ కుమార్తె సుస్మిత పార్టీపై చేసిన వ్యాఖ్యలను ఏఐసీసీ తీవ్రంగా పరిగణించిందని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. ఆ వ్యాఖ్యలను కొండా సురేఖ వెంటనే ఖండించకపోవడం కూడా అధిష్ఠానం దృష్టికి వెళ్లిందన్నారు. ఈ వ్యవహారంపై క్రమశిక్షణ కమిటీ సమగ్ర నివేదిక అందించగా, దాని ఆధారంగానే చర్యలు తీసుకున్నట్లు వివరించారు. పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే అంశాలపై అధిష్ఠానం కఠిన వైఖరితో వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. పార్టీలో ఏవైనా అభిప్రాయ భేదాలు లేదా సమస్యలు ఉంటే వాటిని చర్చించేందుకు అనేక అంతర్గత వేదికలు అందుబాటులో ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. పీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు వంటి నాయకులతో చర్చించే అవకాశం ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో పార్టీ వ్యవహారాలను బహిరంగంగా మీడియా ముందుకు తీసుకురావడం సరైన పద్ధతి కాదన్నారు. పార్టీ క్రమశిక్షణను దెబ్బతీసే చర్యలను సహించబోమని హెచ్చరించారు. "కాంగ్రెస్ పార్టీలో ఏ నాయకుడైనా మాట్లాడేటప్పుడు హద్దులు పాటించాల్సిందే. క్రమశిక్షణను అతిక్రమిస్తే చర్యలు అనివార్యం" అని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అయితే కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకురాలని, ఆమె పార్టీని వీడకుండా కొనసాగాలని తాను కోరుకుంటున్నానని తెలిపారు. పార్టీ పట్ల నిబద్ధతతో కొనసాగితే భవిష్యత్తులో అవకాశాలు తప్పకుండా వస్తాయని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారశైలిపై వచ్చిన ఆరోపణలను కూడా మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. రేవంత్ రెడ్డికి ఎవరినీ రాజకీయంగా బ్లాక్ మెయిల్ చేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

## 22ఏ భూముల అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు విమర్శలు

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 4.**
రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితా పేరుతో రైతుల భూములను బందీ చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గంలోని కౌటాలలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, రైతుల భూములకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతుల హక్కులను కాపాడేందుకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కాగజ్‌నగర్ నియోజకవర్గంలో 42,867 ఎకరాల భూములను 22ఏ జాబితాలో చేర్చడం వల్ల వేలాది మంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హరీశ్ రావు ఆరోపించారు. కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూరు, కాగజ్‌నగర్, సిర్పూర్, పెంచికల్‌పేట్, దహేగాం మండలాల్లో పెద్ద ఎత్తున భూములు నిషేధిత జాబితాలో చేరాయని పేర్కొన్నారు. దీనివల్ల రైతులు తమ భూములను విక్రయించలేక, రుణాలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. భూములు 22ఏ జాబితాలో చేరడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదని, రైతుల ఆర్థిక పరిస్థితి మరింత దిగజారుతోందని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం భూములు అమ్ముకోవాలనుకున్నా రిజిస్ట్రేషన్లు జరగడం లేదని, రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులను కబ్జాదారులుగా చిత్రీకరించడం సరికాదని, ప్రభుత్వం వారిని అవమానించవద్దని సూచించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు పోడు భూములపై హక్కులు కల్పించిందని హరీశ్ రావు గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల భూములను నిషేధిత జాబితాలో చేర్చడం ద్వారా వారి హక్కులను హరించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రైతుల భూములపై అనిశ్చితి తొలగించేలా ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. 22ఏ జాబితా అంశంపై ప్రభుత్వం, సంబంధిత మంత్రులు విభిన్న ప్రకటనలు చేస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షల ఎకరాల భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని పేర్కొంటూ, దీనిపై ప్రభుత్వం పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను రాజకీయ కోణంలో కాకుండా మానవతా దృక్పథంతో చూడాలని సూచించారు. రైతుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి వారికి న్యాయం చేయాలని హరీశ్ రావు ప్రభుత్వాన్ని కోరారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు బీఆర్ఎస్ రైతుల తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. రైతుల జీవనాధారమైన భూముల విషయంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని స్పష్టత ఇవ్వాలని, రైతుల ఆందోళనలను తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## విజయ్ తొలి విదేశీ పర్యటనకు సన్నాహాలు

**- బ్రిటన్‌లో పెట్టుబడుల వేటకు సీఎం విజయ్**
**- సెప్టెంబర్ 10 నుంచి 16 వరకు లండన్ పర్యటన**
**- పారిశ్రామికవేత్తలతో కీలక భేటీలు**
**- వ్యక్తిగత పర్యటనపై ఊహాగానాలు**

**చెన్నై, సెప్టెంబర్ 4.** తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సీఎం విజయ్ తన తొలి అధికారిక విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. రాష్ట్రానికి భారీ స్థాయిలో పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ నెల 10 నుంచి 16 వరకు బ్రిటన్‌లో పర్యటించనున్నారు. లండన్‌లో జరిగే అంతర్జాతీయ వ్యాపార, పారిశ్రామిక సదస్సుల్లో పాల్గొని ప్రముఖ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడిదారులతో సమావేశాలు నిర్వహించనున్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కొత్త అవకాశాలు సృష్టించడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశంగా ప్రభుత్వం పేర్కొంటోంది. తమిళనాడులో పరిశ్రమల విస్తరణ, ఉపాధి అవకాశాల పెంపు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఆకర్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో విజయ్ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఆటోమొబైల్, సమాచార సాంకేతిక, హరిత ఇంధన, తయారీ రంగాలకు చెందిన అంతర్జాతీయ సంస్థలతో చర్చలు జరిపి కొత్త పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకునే ప్రయత్నాలు జరగనున్నాయి. రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడిదారుల ముందు మరింత ఆకర్షణీయ గమ్యస్థానంగా నిలపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అధికారిక కార్యక్రమాలతో పాటు ఈ పర్యటన వ్యక్తిగత కారణాలతో కూడా చర్చనీయాంశంగా మారింది.

## బీఆర్ఎస్ విమర్శలకు మంత్రి సీతక్క కౌంటర్

**ములుగు, సెప్టెంబర్ 4.** ఇతర రాజకీయ పార్టీల నుంచి వచ్చిన నాయకులతో బీఆర్ఎస్ నిండిపోయి ఉండగా కాంగ్రెస్‌ను 'పచ్చ కాంగ్రెస్'గా అభివర్ణించడం హాస్యాస్పదమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క విమర్శించారు. ములుగులో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆమె, ఇతర పార్టీల నాయకులను పెద్ద ఎత్తున చేర్చుకున్న బీఆర్ఎస్‌కు ఇలాంటి విమర్శలు చేసే నైతిక హక్కు లేదన్నారు. కేటీఆర్ ఇతర పార్టీల గురించి మాట్లాడే ముందు తమ పార్టీ చరిత్రను పరిశీలించుకోవాలని సూచించారు. బీఆర్ఎస్‌లోకి ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు లేరా అని ప్రశ్నించిన మంత్రి, ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి వచ్చిన వారిని బట్టి రాజకీయ ప్రమాణాలు మారవని వ్యాఖ్యానించారు. మీ పార్టీలోకి వస్తే పవిత్రులు, ఇతర పార్టీల్లో ఉంటే అనైతికులా అనే ప్రశ్నను ఆమె లేవనెత్తారు.

## గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 4** గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు శుక్రవారం మంత్రి క్వార్టర్స్‌లో ఆయనను కలిసి ఆటో, క్యాబ్, యాప్ ఆధారిత రవాణా రంగానికి సంబంధించిన పలు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను యూనియన్ ప్రతినిధులు అభినందించారు. 2012 తర్వాత ఆటో ఛార్జీల పెంపుపై ప్రభుత్వం ముందడుగు వేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. పెరుగుతున్న జీవన వ్యయాలు, ఇంధన ధరలు, నిర్వహణ ఖర్చులను దృష్టిలో ఉంచుకుని రవాణా రంగ కార్మికులకు మరింత సహాయం అవసరమని పేర్కొన్నారు.

# బలపడుతున్న 'ఎల్ నినో'

- ముంచుకొస్తున్న ముప్పు!
- వర్షాలు తగ్గి, పెరగనున్న ఎండ తీవ్రత
- ఫిబ్రవరి 2027 వరకూ ప్రభావం ఉండే ఛాన్స్
- భారత వాతావరణ శాఖ హెచ్చరిక
- గోధుమ దిగుబడులపై తీవ్ర ఆందోళన




**న్యూఢిల్లీ : సెప్టెంబర్ 4 భారత జ్యోతి ప్రతినిధి**

ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు తీవ్రరూపం దాల్చనున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న ఎల్ నినో పరిస్థితులు రాబోయే రోజుల్లో మానవాళిపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని ప్రపంచ వాతావరణ సంస్థ హెచ్చరించింది. ఈ పరిస్థితులు ఫిబ్రవరి 2027 వరకు కొనసాగే అవకాశం ఉందని స్పష్టం చేసింది. భారత్‌లో వర్షాలు తగ్గి ఎండ తీవ్రత ఊహించని రీతిలో పెరిగే ప్రమాదం ఉందని వాతావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పడిపోతున్న వర్షపాతం.. పెరుగుతున్న సెగసాధారణంగా ఎల్ నినో ప్రభావం ఉన్న సంవత్సరాల్లో రుతుపవనాలు బలహీనపడటం ఆనవాయితీగా వస్తోంది. ఆగస్టు నెలలో దేశవ్యాప్తంగా సాధారణం కంటే 16 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. అంతేకాకుండా 1901 నుంచి ఇప్పటివరకు ఎన్నడూ లేనంత అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సెప్టెంబరులోనూ సాధారణ సగటులో 91 శాతం కంటే తక్కువ వర్షపాతమే నమోదయ్యే సూచనలు ఉన్నాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.రబీపై తీవ్ర ప్రభావంవర్షాకాలమే కాకుండా శీతాకాలంపైనా ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. దేశంలో చలికాలపు రోజుల సంఖ్య క్రమంగా తగ్గుతోందని 'క్లైమేట్ ట్రెండ్స్' సంస్థ అధ్యయనంలో వెల్లడైంది. ఉత్తర భారతంలో ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతున్నాయి. పంట చేతికొచ్చే దశలో వీచే వేడిగాలుల వల్ల రబీలో కీలకమైన గోధుమ దిగుబడి భారీగా పడిపోయే ముప్పు పొంచివుంది. ఇది దేశ ఆహార భద్రతపై ప్రభావం చూపే అవకాశముంది.ముందస్తు చర్యలు తప్పనిసరిఎల్ నినో దీర్ఘకాలం కొనసాగే పరిస్థితులు కనిపిస్తున్న నేపథ్యంలో రైతాంగం, ప్రభుత్వం అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీటి నిల్వల సమర్థ నిర్వహణ, వేడిని తట్టుకునే విత్తనాల వినియోగం, ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచిస్తున్నారు...

## కొక్కంటి క్రాస్‌లో పోలీసుల'వాక్ విత్ ప్రైడ్ అండ్ పీపుల్ కార్యక్రమం



**తనకల్లు సెప్టెంబర్04(భారత జ్యోతి)** జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,ఐపీఎస్ ఆదేశాల మేరకు తనకల్లు మండల పోలీసులు కొక్కంటి క్రాస్ లో'వాక్ విత్ ప్రైడ్ అండ్ పీపుల్' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.కదిరి రూరల్ సీఐ,నాగేంద్ర,ఎస్సై పి.దిలీప్ కుమార్, పోలీసు సిబ్బంది,కదిరి సబ్ డివిజన్ శక్తి బృందం కార్యక్రమంలో పాల్గొన్నారు. పోలీసులు సుమారు 800 మీటర్ల మేర ప్రజలతో కలిసి నడుస్తూ,స్థానికులను కలుసుకునివారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామస్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యల ను తెలుసుకుని తగిన సూచనలు చేశారు. నేరాల నివారణ, మాదకద్రవ్యాల, నిర్మూలన,మహిళలు--బాలల భద్రత, పోక్సో చట్టం,మంచి స్పర్శ--చెడు స్పర్శ, పండుగల సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రొజెక్టర్ ద్వారా ఎస్పీ మార్గదర్శకత్వంలో రూపొందించిన పలు అవగాహన వీడియోలను ప్రదర్శించారు. కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి సానుకూల స్పందన లభించింది.పోలీసులు ప్రజలకు మరింత చేరువై,వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం ద్వారా పోలీసు--ప్రజల మధ్య సత్సంబంధాలు బలోపేతం అవుతాయని, నేరాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందుతుందని అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఇచ్చి నేటికీ వెయ్యి రోజులు సందర్భంగా బైక్ ర్యాలీ

**మర్రిగూడ సెప్టెంబర్ 4 భారత జ్యోతి.**తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన 1000 రోజులప్రజాపాలనను పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం ప్రశాంత్ హిల్స్ డివిజన్‌లో రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీపీసీసీ సభ్యులుఎ దేప భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరై బైక్ ర్యాలీని ప్రారంభించారు. భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బైక్‌లపై ర్యాలీ నిర్వహిస్తూ ప్రజా ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందన్నారు. రైతులు, మహిళలు, యువత, పేదలు, విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్దూరులో విద్యాసంస్థల నిర్మాణ పనులను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

- సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, డిగ్రీ కళాశాల పనులపై సమీక్ష
- నిర్మాణాల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు
- భూములు ఇచ్చిన రైతులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సూచన



**నారాయణపేట, సెప్టెంబర్ 4.**

నారాయణపేట జిల్లా మద్దూరులో నిర్మాణంలో ఉన్న సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పరిశీలించారు. జిల్లా పర్యటనలో భాగంగా అక్కడికి చేరుకున్న ముఖ్యమంత్రి విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను సీఎం పరిశీలించారు. పదేళ్ల క్రితం ప్రజల అవసరాల కోసం కొనుగోలు చేసి అనంతరం ప్రభుత్వానికి అప్పగించిన భూమిలో ఈ పాఠశాల నిర్మాణం చేపట్టడం విశేషమని పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణాన్ని మొత్తం సందర్శించి నిర్మాణ పనుల నాణ్యత, సదుపాయాలపై అధికారులతో చర్చించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని వసతులు కల్పించాలని సూచించారు.పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి స్థానిక ప్రజలతో మమేకమయ్యారు. వారి సమస్యలు, విజ్ఞాపనలను స్వయంగా విని అధికారులకు తగిన సూచనలు చేశారు. గతంలో పాఠశాల నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులను ప్రత్యేకంగా గుర్తించి వారితో మాట్లాడారు. భూములు అందించిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మదద్దూరులో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులను సీఎం పరిశీలించారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి కళాశాల నిర్మాణ స్థలాన్ని సందర్శించి డిజైన్లు, లేఅవుట్‌ను పరిశీలించారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో విస్తరణకు అవకాశం ఉండేలా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అవసరమైన చోట మార్పులు చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు.డిగ్రీ కళాశాల భవన నిర్మాణాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, భద్రతా ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని, ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి స్థానికులను పలకరిస్తూ వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి కొనసాగుతోందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.

## బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా పటాలే నవీన్ కుమార్



**చాంద్రాయణగుట్ట, భారత జ్యోతి:** సైదాబాద్ ప్రాంతానికి చెందిన పటాలే నవీన్ కుమార్ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) భాగ్యనగర్ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పటాలే నవీన్ కుమార్ మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి, ఓబీసీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్ గారికి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు చందు ప్రదీప్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే క్రిమినల్ కేసులు

### - ఎస్సై దిలీప్ కుమార్



**తనకల్లు సెప్టెంబర్04(భారత జ్యోతి)** అనుమతులు లేకుండా బాణసంచాను నిల్వ చేసి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తనకల్లు ఎస్సై పి.దిలీప్ కుమార్ హెచ్చరించారు.బాణసంచా వ్యాపారులు తప్పనిసరిగా చట్టబద్ధమైన అనుమతులు పొందిన తరువాతే నిల్వ చేసి విక్రయించాలని సూచించారు .తనకల్లు మండల పరిధిలో బాణసంచా అక్రమ నిల్వలు,విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తనిఖీల్లో అనుమతులు లేకుండా బాణసంచా నిల్వ చేసినా,విక్రయించినా సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇప్పటికే అనుమతులు లేకుండా బాణసంచా నిల్వ చేసి ఉన్నవారు వాటిని విక్రయించకుండా సంబంధిత అధికారులను సంప్రదించి చట్టబద్ధమైన విధానంలో అప్పగించాలని సూచించారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ఎస్సై,దిలీప్ కుమార్ తెలియజేశారు.

## ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఏర్పాటు



**తనకల్లు సెప్టెంబర్04(భారత జ్యోతి)** తనకల్లు మండల పరిధిలోని కోటపల్లి గ్రామం యందు ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు కె.గంగరాజు ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా కోటపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పి, మహేష్,ఎంఎస్ పి గ్రామ అధ్యక్షులు నరసింహులు,రవి,ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కె.గంగరాజు మాట్లాడుతూ:-గ్రామంలోని మన మాదిగ లందరూ కలిసిమెలిసి ఐక్యమత్యంతో ఉండాలని ఏ సమస్యనైనా కలిసికట్టుగా ఎదుర్కోవాలని ప్రతి ఒక్క తల్లిదండ్రులు వారి యొక్క బిడ్డలను క్రమశిక్షణతో అలాగే విద్యావంతులు చేయాలని గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు టి నరసింహులు,మండల అధ్యక్షులు గింజల శివన్న,ఎంఎస్పి మండల ఉపాధ్యక్షులు కొండయ్య,మండల సెక్రెటరీ రామచంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**తనకల్లు సెప్టెంబర్04(భారత జ్యోతి)**



తనకల్లు మండల పరిధిలోని పడమటి వారిపల్లిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మాచరణ కర్తవ్య నిర్వహణనిష్కామ కర్మలే శ్రీకృష్ణ పరమాత్మ అందించిన అమూల్యమైన జీవిత సందేశాలని పేర్కొంటూ శ్రీకృష్ణుని దివ్య కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రతి ఇంటా ఆనందం శాంతి సౌభాగ్యం ఆయు రారోగ్యాలు సమృద్ధిగా నెల కొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో పడమటి వారి పల్లి గ్రామపెద్దలు రాధాకృష్ణ యాదవ్ చోడప్ప యాదవ్, రామాంజులు యాదవ్, వినోద్ యాదవ్, మహాదేవ యాద శ్రీనివాసులు యాదవ్, మధు సుధన యాదవ్,సాయి కుమార్ యాదవ్,రమణప్ప యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే జాతి భవిష్యత్తుకు శిల్పులు

- సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు
- విద్యతో పాటు విలువలను అందించే గురువులు
- డిజిటల్ యుగంలో మరింత పెరిగిన ఉపాధ్యాయుల బాధ్యత
- సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న విద్యాబోధకులు



భారతదేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఉపాధ్యాయ వృత్తికి ఆయన ఇచ్చిన గౌరవం, విద్యారంగానికి చేసిన సేవలను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఒక జాతి భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందనే భావనకు ప్రతిరూపాలుగా ఉపాధ్యాయులు నిలుస్తారు. అందుకే సమాజంలో వారికి ప్రత్యేక స్థానం ఉంది. విద్యార్థి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత ప్రభావం చూపే వ్యక్తి ఉపాధ్యాయుడే. ఒక విద్యార్థి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో, అతనిలోని ప్రతిభను వెలికితీయడంలో, జీవిత లక్ష్యాలను నిర్దేశించడంలో గురువు పాత్ర ఎంతో కీలకం. పుస్తకాల్లో ఉన్న పాఠాలను బోధించడం మాత్రమే కాకుండా జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎలా ఎదుర్కోవాలో కూడా ఉపాధ్యాయులే నేర్పిస్తారు. క్రమశిక్షణ, బాధ్యత, నైతిక విలువలు, సమాజ పట్ల కర్తవ్యబోధ వంటి అంశాలు విద్యార్థుల్లో పెంపొందేందుకు గురువులు నిరంతరం కృషి చేస్తుంటారు. భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం కల్పించారు. "గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో మహేశ్వరః" అనే శ్లోకం గురువు ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ప్రాచీన గురుకుల వ్యవస్థ నుంచి ఆధునిక వి ద్యా వ్యవస్థ వరకు గురువు స్థానం ఎన్నడూ తగ్గలేదు. కాలం మారినా, బోధనా పద్ధతులు మారినా, విద్యార్థులకు మార్గదర్శకుడిగా ఉపాధ్యాయుడి పాత్ర యథాతథంగా కొనసాగుతోంది. జ్ఞానాన్ని పంచడం ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేసే శక్తి గురువులకు మాత్రమే ఉంది. ప్రస్తుతం సాంకేతికత విపరీతంగా అభివృద్ధి చెందుతున్న కాలంలో ఉపాధ్యాయుల బాధ్యత మరింత పెరిగింది. ఒకప్పుడు పాఠ్యపుస్తకాలు, బ్లాక్‌బోర్డులు మాత్రమే బోధనకు ప్రధాన సాధనాలుగా ఉండేవి. ఇప్పుడు డిజిటల్ తరగతులు, ఆన్‌లైన్ బోధన, కృత్రిమ మేధస్సు ఆధారిత విద్యా విధానాలు అందుబాటులోకి వచ్చాయి. అయినప్పటికీ సాంకేతికత ఉపాధ్యాయుడికి ప్రత్యామ్నాయం కాలేదు. సమాచారాన్ని అందించడం ఒక విషయం అయితే, దానిని అర్థం చేసుకునే సామర్థ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందించడం మరో విషయం. ఈ రెండో బాధ్యతను సమర్థంగా నిర్వర్తించేది ఉపాధ్యా యుడే. కరోనా మహమ్మారి సమయంలో ఉపాధ్యాయుల ప్రాముఖ్యత మరింత స్పష్టమైంది. పాఠశాలలు మూతపడిన సమయంలో ఆన్‌లైన్ తరగతుల ద్వారా విద్యార్థులకు విద్య అందించేందుకు వారు విశేషంగా శ్రమించారు. సాంకేతిక సమస్యలు, మౌలిక వసతుల కొరత, ఇంటర్నెట్ ఇబ్బందులు వంటి ఎన్నో సవాళ్లు ఎదురైనా విద్యా ప్రక్రియ ఆగిపోకుండా చూసారు. విద్యార్థులతో నిరంతర సంబంధాన్ని కొనసాగిస్తూ వారి చదువులకు భంగం కలగకుండా కృషి చేశారు. ఈ కాలంలో ఉపాధ్యాయుల అంకితభావం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలు మరింత ప్రశంసనీయమైనవి. అనేక గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పరిమితంగా ఉన్నప్పటికీ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు గురువులు కష్టపడుతున్నారు. కొన్నిచోట్ల విద్యార్థులను పాఠశాలకు రప్పించడం నుంచి వారి చదువుల పురోగతిని పర్యవేక్షించడం వరకు అనేక బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతు న్నారు. ఉపాధ్యాయులు కేవలం విద్యాబోధకులు మాత్రమే కాదు, సమాజ మార్పుకు దారితీసే మార్గదర్శకులు కూడా. దేశంలో శాస్త్రవేత్తలు, వైద్యులు, ఇంజినీర్లు, న్యాయవాదులు, రాజకీయ నాయకులు, పరిపాలనా అధికారులు, వ్యాపారవేత్తలు ఇలా ప్రతి రంగంలో రాణిస్తున్న వ్యక్తుల వెనుక ఒక గురువు ప్రేరణ తప్పకుండా ఉంటుంది. ఒక మంచి ఉపాధ్యాయుడు ఎన్నో తరాలను ప్రభావితం చేయగలడు. అతని బోధనలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి. అయితే ప్రస్తుతం ఉపాధ్యాయ వృత్తి కొన్ని సవాళ్లను కూడా ఎదుర్కొంటోంది. విద్యా ప్రమాణాలను మెరుగుపరచాల్సిన అవసరం, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం, పెరుగుతున్న పరిపాలనా పనిభారం వంటి అంశాలు గురువులపై ప్రభావం చూపుతున్నాయి. ప్రభుత్వాలు, విద్యా సంస్థలు ఉపాధ్యాయులకు మరింత శిక్షణ, మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహకాలు అందించడం ద్వారా విద్యా రంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు తమ గురువులకు కృతజ్ఞతలు తెలియజేస్తారు. పాఠశాలలు, కళాశాలల్లో సన్మాన కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, వ్యాసరచన పోటీలు, ప్రత్యేక సభలు నిర్వహిస్తారు. కొన్ని విద్యాసంస్థల్లో విద్యార్థులే ఉపాధ్యాయుల పాత్ర పోషించి తరగతులు నిర్వహించడం ద్వారా గురువుల కృషిని అనుభవించే ప్రయత్నం చేస్తారు. ఈ కార్యక్రమాలు గురు-శిష్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తాయి. ఉపాధ్యాయ దినోత్సవం అనేది కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, జ్ఞానాన్ని పంచి సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న గురువుల సేవలను గుర్తుచేసుకునే సందర్భం. విద్యార్థుల విజయాల్లో, కుటుంబాల అభివృద్ధిలో, దేశ పురోగతిలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనది. భవిష్యత్ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రతి గురువుకు ఈ రోజు అంకితం. జ్ఞాన దీపాలను వెలిగిస్తూ తరతరాలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది.



మెండెం దేవదాస్.ప్రిన్సిపాల్.
తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాల.కృష్ణ సాగర్.

## కోదండ రామాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన.



**ములకలపల్లి. సెప్టెంబర్ 04.**
ములకలపల్లి మండలం రామచంద్రాపురం గ్రామంలో శ్రీ కోదండ రామాలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని ఆలయ పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. రామచంద్రాపురం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన కోదండ రామాలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పునర్నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆలయ పునర్నిర్మాణంతో గ్రా మంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలోపేతం కావడంతో పాటు భక్తుల ఆకాంక్షలు నెరవేరనున్నాయి.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**- ఉట్టికొట్టే కార్యక్రమం**



**కృష్ణ సాగర్.సెప్టెంబర్ 04.**
శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం గిరిజన గురుకుల బాలుర కళాశాల, కృష్ణసాగర్ లో ఉట్టికొట్టే (దహీ హాండీ) కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఎం దేవదాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా పాల్గొన్నారు. విద్యార్థుల కేరింతలు, ఉత్సాహభరితంగా పాల్గొనడం, సమిష్టి సంస్కారంతో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఐక్యత, సమిష్టి స్ఫూర్తి, స్నేహభావం మరియు సాంస్కృతిక విలువలు పెంపొందేలా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. విద్యార్థులు మరియు సిబ్బంది చురుకైన భాగస్వా

## 1000 రోజుల పాలనకు నిరసనగా వంటావార్పు

- సారంగాపూర్ మండలంలో భారీ ర్యాలీ నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు
- మహిళలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపణలు
- రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు నిరసన ప్రదర్శన



**సారంగాపూర్, సెప్టెంబర్ 4.** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు సారంగాపూర్ మండలంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించాయి. పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు పెంబట్ల గ్రామ శివారు నుంచి రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు వందలాది మంది నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వంటావార్పు చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, విద్యార్థినులకు స్కూటీల వంటి పలు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు వీరే.



**భద్రాచలంగ్, సెప్టెంబర్ 04.**
జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు మేరకు భద్రాచలం నందు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల సమన్వ యంతో ఎంపిక చేసిన ఎనిమిది మంది ఉత్తమ ఉపాధ్యాయులను సెప్టెంబర్ 5వ తేదీన స్థానిక మండల రిసోర్స్ కేంద్రంలో సాయంత్రం మూడు గంటల నుండి అవార్డు ప్రధానోత్సవం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. బి వి రత్నకుమారి, ఎస్ ఎ, కె .పుష్పలత ఎస్ ఎ, భద్రాచలం, బి. జయ బాబు ఎస్ ఎ, పి. నాగమణి ఎస్ ఎ, భద్రాచలం, ఎస్. అరుణ కుమారి ఎస్ జి టి, లంబాడి కాలనీ, ఎస్. ఆశాలత ఎస్ జి టి. జగదీష్ కాలనీ, ఎస్. శ్రీదేవి రెవిన్యూ కాలనీ, జి. తిరుమల కుమారి తాతగుడి సెంటర్ ఎంపికెనటు బెకుంటి తెలిపారు. ఈ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల విద్యా వనరుల కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమంలో మండ లంలో పాఠశాలల అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న 8 మంది ఉపాధా ్యయు లను ఎంపిక చేసి వారిని సన్మానిస్తామని దానికి అన్ని సంఘాల సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది. సందర్భంగా భద్రాచలం మండల అన్ని ఉపా ధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు సంపూర్ణ స హాయ సహకారాలు అందిస్తామని తెలియజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల బాధ్యులు టి రామకృష్ణ, బి కృష్ణ, టీఎస్ యుటిఎఫ్ బాధ్యులు ఎస్ విజయ్ కుమార్, కే శ్రీనివాసరావు, పి ఎస్ వి ప్రసాద్ బాబు, ఆట సంఘ నాయకులు కలం సతఃనారాయణ తదితరులు

## స్వచ్ఛ ఆటో కార్మికుల ఉపాధికి భంగం కలిగించొద్దు

- కల్వకుంట్ల కవిత
- బంజారాహిల్స్‌లో కార్మికులతో సమావేశం
- చెత్త సేకరణ వ్యవస్థలో మార్పులపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కవిత
- కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తామని హెచ్చరిక



**హైదరాబాద్, సెప్టెంబర్ 4.** బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయంలో స్వచ్ఛ ఆటో కార్మికులతో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్మికులు తమ ఉపాధికి సంబంధించి ఎదురవుతున్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. చెత్త సేకరణ వ్యవస్థలో ప్రతిపాదిత మార్పుల వల్ల వేలాది మంది కార్మికుల జీవనోపాధి దెబ్బతింటుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కవిత, నగరంలో స్వయం ఉపాధి ద్వారా జీవనం సాగిస్తున్న స్వచ్ఛ ఆటో కార్మికుల ప్రయోజనాలను ప్రభుత్వం కాపాడాలని డిమాండ్ చేశారు. ఇంటింటికీ చెత్త సేకరిస్తూ నగర పరిశుభ్రతకు తోడ్పడుతున్న కార్మికుల ఉపాధికి భంగం కలిగించే నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల వేలాది కుటుంబాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని అన్నారు. ప్రస్తుతం చెత్త సేకరణ సేవల ద్వారా ఉపాధి పొందుతున్న కార్మికులను ప్రైవేట్ సంస్థల ఆధీనంలో పనిచేసే ఉద్యోగులుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయని కవిత పేర్కొన్నారు. స్వయం ఉపా ఓధితో గౌరవప్రదంగా జీవిస్తున్న కార్మికుల ఆర్థిక భద్రతకు భంగం కలగకుండా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. కార్మికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. చెత్త సేకరణకు సంబంధించిన చార్జీలను ఆస్తి పన్నుతో అనుసంధానం చేసే ప్రతిపాదనలపై కూడా కవిత ప్రశ్నలు లేవనెత్తారు. ఈ విధానం అమలైతే ప్రస్తుత వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు. నగర పరిశుభ్రతలో కీలక పాత్ర

Published & Owner, Editor: Ch Jangaiah, Printing at Swarna Bharatha Jyothi Printers, Office Address. H.no. 7-2-B6/3/4 Malikarjuna nagar, Bairamalguda, Sagar Ring road, L.B.Nagar, Telangana, RNI No. APTEL/2007/20124, Cell: 9666282126, Email:swarnabharathajyothi2024@ gmail.com, Website: www.swarnabharathajyothi.com
Office ph no : 040: 45813316